ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.0°	25.0°
సూర్యాపేట	42.1°	29.8°
యాదాద్రిభువనగిరి	43.0°	30.0°

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నాగారం

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ ప్రారంభానికి ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుల పిలుపుమేరకు వాణి శ్రీకాంత్ రాజ్ హాజరై స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామంలో దేవాలయాలు నిర్మించుకొని ప్రశాంతమైన పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సాలయ్య, అరాధ్య ఫౌండేషన్ సభ్యులు కమటం కమలాకర్ కనకం సైదులు, నరేష్, గోపీచంద్, చిట్టి మల్ల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



పూలనాగయ్యకు ఘనసత్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమెన్ రైట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 8,9వ తేదీలలో రాజమండ్రిలో జరిగిన వివిధ రాష్ట్రాల హెచ్ఆర్సి (ఉమెన్ రైట్స్ క్లబ్) నిర్వహించిన సెమినార్‌లో బాలల హక్కులు, బాధ్యతలు, తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల బాధ్యత, పోక్స్, ఇంటర్నెట్, మాదకద్రవ్యాలు, సెక్స్ ఎడ్యుకేషన్, వివిధ అంశాలపై యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య హాజరై మాట్లాడారు.కొద్ది సంవత్సరాల నుండి క్రీడా, సాంస్కృతిక, సాంఘిక, పలు ప్రజా కార్యక్రమాలలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులచే ఘనంగా నాగయ్యను సత్కరించారు.ఈకార్యక్రమంలో ఉభయ రాష్ట్రాల కోఆర్డినేటర్ అంబేద్కర్ , తెలంగాణ రాష్ట్ర బాధ్యులు రమేష్, ఆనంద్,డేవిడ్, నర్సయ్య, జితేందర్‌రెడ్డి, రామచంద్రయ్య, శేఖర్‌రెడ్డి వివిధ జిల్లాల హెచ్ఆర్సీ సభ్యులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రెండో వార్డులో శనివారం జరిగిన ముగ్గుల పోటీలను మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుడు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో మినీ ట్యాంకు బండి లైబ్రరీ ఆడిటోరియం వెజిటేబుల్ మార్కెట్లను ప్రారంభించడమే కాకుండా రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్, పాషా రెండో వార్డ్ కౌన్సిలర్ జక్కుల సంబయ్య, విజయ్ దొంతి రెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.



రూ.లక్ష సాయంలో చేనేతను చేర్చాలి

నవతెలంగాణ-మోత్కూరు

కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సహాయంలో చేనేతను చేర్చి కార్మికులకు కూడా ఇవ్వాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య డిమాండ్ చేశారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పద్మశాలి సంఘం కార్యాలయంలో శనివారం పద్మశాలి పట్టణ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేనేత కార్మికులు చేతినిండా పనిలేక, కూలీ గిట్టుబాటు గాక అర్ధాకలితో, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతను చిన్న చూపు చూస్తున్నాయని, చేనేతపై జీఎస్టీ వేసి, నూలు, రసాయనాలు, రంగుల ధరలు పెంచడంతో కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులను చూసి కూడా రాష్ట్ర ప్రభుత్వం చేనేతను రూ. లక్ష ఆర్థిక సాయం కోసం ఎంపిక చేయకపోవడం బాధాకరమని, సీఎం కేసీఆర్ ఇప్పటికైనా చేనేత కార్మికులను దృష్టిలో పెట్టుకొని రూ.లక్ష ఆర్థిక సాయం ఎంపికలో చేనేతను చేర్చి ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి పోచం కన్నయ్య, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుండు ప్రసాద్ , పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం భిక్షపతి, కార్య నిర్వాహక అధ్యక్షుడు కూరపాటి రాములు , ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్ , సహాయ కార్యదర్శి గుర్రం అంబదాసు, డైరెక్టర్లు తాటి లక్ష్మణ్, జెల్ది సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు అండగా బీఆర్ఎస్

• ఎంపీపీ కవితా రాధారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

వికలాంగులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు కానుకగా పెన్షన్‌ను 1000 రూపాయలు పెంచి రూ.4016 చేసిన సందర్భంగా వికలాంగులతో కలిసి ఎంపీపీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, కుక్కడపు ఖాజా,సోమపంగు అంబేద్కర్, పోయిలపంగు బిక్షం, ఊదర బాబు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

• శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



మళ్లీ ఈసారీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవంలో భాగంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు శనివారం సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు హాజరయ్యారు. అనంతరం గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతున్న రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అది ఒక కేసీఆర్ వల్లే సాధ్యమని అన్నారు. అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పుడు మనకి 10 జిల్లాలు మాత్రమే ఉన్నాయని వాటి వల్ల పరిపాలన సౌలభ్యం ఇబ్బందిగా ఉండడంతో 33 జిల్లాలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త మండలాలు ఏర్పాటు, నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసి 24 గంటలు కరెంటు, రైతులకు రైతుబంధు, రైతు బీమా ,ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, ఇప్పుడు బీసీ సంఘాల్లో కుల వృత్తుల పై ఆధారపడే వారికి లక్ష రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్ ఇలా ఏదో ఒక విధంగా ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రయోజనం కలిగిందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయం ఇప్పుడు ఎవరెవరో కొత్తవారు కొత్త జెండా పట్టుకొని వచ్చి మాయమాటలు ను నమ్మొద్దని పాలిచ్చే ఆవుని వదులుకొని తన్నే దున్నపోతును తెచ్చుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పీటీసి కుర్ర సేవ్య నాయక్, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ ,ఎంపీడీవో షరీఫ్ ,మండల తాసిల్దార్ దేశీయ నాయక్ ,మండల అధ్యక్షులు చినరామయ్య, సర్పంచ్ మర్రెడ్డి ,మండల కోఆప్షన్ సభ్యులు బాబ్జాన్ ,టిఆర్ఎస్ నాయకులు గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండవర్గాలకు చేరువగా పాలన

• కొత్త జిల్లాలతో మరింత సులభతరం
• ఉద్యమంలో ఉద్యోగులది కీలక పాత్ర
• జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశ దినోత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జిల్లా కేంద్రంతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలు, మండలాలు పంచాయతీలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత నూతన జిల్లాలు, మండలాలు, మున్సిపాలిటీలు, పంచాయతీలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు



చేరువగా పరిపాలన సౌలభ్యం సులభతరమైందన్నారు. తద్వారా త్వరితగతిన ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని జిల్లాలో నూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలకు చేరువగా పాలనను అందిస్తుందని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణి పోర్టల్, వ్యవసాయం, సాగు, త్రాగు నీరు, వైద్య ఆరోగ్యం, ప్రతి శాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సులభంగా సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇది ఉద్యోగుల ప్రభుత్వం అన్నారు. ఉద్యోగులకు ప్రజాప్రతినిధులు అండగా ఉండాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెడ్ల బండి మాదిరిగా కలిసి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని తెలిపారు. నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు పరిపాలన సంస్కరణలు తెచ్చి జవాబు దారితనాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. తెలంగాణ ను ముందే ఊహించిన కేసీఆర్ కు ఉద్యమంలో ధైర్యాన్ని ఇచ్చింది ఉద్యోగస్తులు అని అన్నారు. కేసీఆర్ తో పాటు అడుగులు వేసింది ఆనాడు ఉద్యోగులు, అధికారులు అన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండగకు విశేష స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమాలలో భాగంగా వ్యవసాయశాఖ, పరిశ్రమల శాఖ, విద్యుత్తు, సంక్షేమ శాఖలు అందించిన సేవలు, గణాంకాలు ప్రజలకు వివరించి అవగాహన కలిగించామని ఆయన తెలిపారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాను మూడు జిల్లాలుగా చేయడం వలన పరిపాలన వికేంద్రీకరణ జరిగిందన్నారు. అదే విధంగా నల్లగొండలో ఆరు కొత్త మండలాలు, 5 మున్సిపాలిటీలు, 342 గ్రామపంచాయతీలు, 104 ప్రత్యేక గిరిజన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ కుష్బు గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, తదితరులు,ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కష్టపడుతూ ఇష్టంగా చదవండి

• ఎంవీఎన్ ట్రస్ట్ కల్పిస్తున్న అవకాశాలతో లక్ష్యం సాధించాలి
• డీఎస్ఓ వెంకటేశ్వర్లు


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కష్టపడి ఇష్టంగా చదువుతూ.. ఎంవీఎన్ ట్రస్ట్ కల్పిస్తున్న అవకాశాలతో నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి తమ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం ఎంవీఎన్ ట్రస్ట్‌కు వచ్చిన ఆయన ట్రస్ట్ గ్రంథాలయంలో చదువుకుంటున్న నిరుద్యోగ అభ్యర్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నా ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ అభ్యర్థులకు వడ్డించి అనంతరం మాట్లాడారు. జీవితంలో ఎవరు ఓడిపోరని ఎక్కడో అక్కడ స్థిరపడతారని పేర్కొన్నారు. ఎన్ని పనులు చేసిన అంతిమ లక్ష్యంగా గౌరవపద ఉద్యోగం పొందాలన్నదే ప్రతి ఒక్కరి ఉద్దేశం అన్నారు. నేటి విద్యార్థులు చదవడం కంటే వినటానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, అలా కాకుండా చదివి ఆ వెంటనే నోట్స్ రాయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతిరోజు పత్రికలో చదవడం అలవర్చుకోవాలని పత్రికలు చదవడం ద్వారా సగానికి పైగా లక్ష్యాన్ని సాధించినట్లే అన్నారు. ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు వేసిన అందులో నాకు రావాలి అనే పట్టుదలతో చదవాలని కోరారు. ఉద్యోగం సాధించాలంటే ప్రతి ఒక్కటి అవగాహన చేసుకుని విషయ పరిజ్ఞానంతో ఆన్సర్ చేయాలని కోరారు. పరీక్ష కూడా ఎలా రాయాలి.. ఎంత సమయంలో రాయాలి అనే విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కష్టపడి ఇష్టంగా చదివితే దేనినైనా సాధించవచ్చున్నారు. ఈ భోజన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కన్వీనర్ అక్కనపల్లి మీనయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి పీ.నర్సిరెడ్డి, సయ్యద్ హశం, పాలడుగు నాగార్జున, ఎండి సలీం, తుమ్మల పద్మ పరిపూర్ణ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల పేరుతో దుబారా ఖర్చును ఆపాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రజాధనం అత్యంత నిరుపేదల సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప దశాబ్ది ఉత్సవాల పేరుతో జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేయడం సరైనది కాదని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాల పేరుతో చేస్తున్న ఖర్చును అనాథ పిల్లల సంక్షేమానికి వెచ్చించాలన్నారు. దుబారా ఖర్చులు ఆపేసి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే సామాజిక పెన్షన్లు అన్నింటిని 6 వేలకు పెంచాలన్నారు. ఎన్నికలకు ముందు ప్రజాధనాన్ని ఉత్సవాల పేరుతో దుబారా చేయడం ఓట్ల కోసం వేసే గాలమేనాని అన్నారు. రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రులుగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పి తొమ్మిది ఏండ్లు అవుతుందన్నారు. నేడు అనాధాశ్రమాల్లో దాతలు సహకరించిన రోజు తింటూ లేని రోజు పస్తులు ఉంటూ అనాథలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్లో కెసిఆర్, కేటీఆర్, మంత్రి మండలి అనాథలకు ఇచ్చిన హామీలు అడ్రస్ లేకుండా పోయాయని అన్నారు. హామీలు అమలు చేయనందుకు నిరసనగాజూన్ 23న అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎస్పి నియోజకవర్గ ఇంచార్జ్ ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము,ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ,వీహెచ్ పి యస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు, బొడ్డు కుటుంబరావు, పులి నాగేశ్వరరావు, కొలికపంగు ఉపేందర్, పందింటి నవీన్, చేకూరి రమేష్, పాతకోట్ల ప్రకాష్, పులి వెంకటేశ్వర్లు, ఏపూరి పర్వతాలు, అన్నేపంగు బచ్చయ్య, మాదాసు బాబు, పచ్చిగొల్ల శ్రీకాంత్ , కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, మీసాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కూరం మని వెంకన్న హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో శోభారాణి దారా శ్రీనివాస్ ,ఏవో గణేష్, ఏఈ చందన, ఏపీవో రవి, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఏ వర్గంలో పుట్టామనేది కాదు ప్రధానం

• టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి

నవతెలంగాణ-భువనగిరి

మనిషి ఏ సామాజిక వర్గంలో పుట్టాడపనేది కాదు ముఖ్యం,ఏ సామాజిక వర్గానికి సేవ చేశారనేది ముఖ్యమని టాప్రా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు.శనివారం స్థానిక వెటర్నరీ భవన్‌లో జరిగిన కాచరాజు జయప్రకాష్ సంతాప సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కాచరాజు జయప్రకాష్ ఏడు పదుల వయస్సులో కూడా పాతికేండ్ల కుర్రాడిలా పనిచేస్తూ తన పదవులకు న్యాయం చేసిన నాయకులని అన్నారు.దాదాపు 40 సంఘాలతో మమేకమై నిరంతరం సభలు, సమావేశాలు నిర్వహించి చరిత్ర కెక్కిన ఘనత కాచరాజు జయప్రకాష్‌దన్నారు.సంతాప సమావేశంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ అగ్ర వర్ణంలో జన్మించిన కాచరాజు, బడుగు బలహీనవర్గాలకు సేవలందించారన్నారు.సమాజంలో మానవతావాదిగా కాచరాజు అన్ని వర్గాల అభిమానం పొంది, అందరివాడని ఆయన అన్నారు. తలలో నాలుకలా నలుగురితో కలిసి మెలిసి ఉండేవాడని, ప్రతి రోజూ ఏదో ఒక సమస్య మీద, సమావేశం నిర్వహించాడన్నారు.ఈ సమావేశంలో టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగా అరుణ,యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, టాప్రా జిల్లా కార్యదర్శి బొమ్మకంటిబాలరాజు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అక్షింతల కృష్ణమూర్తి, రచయిత పాలకుర్తి రామ్మూర్తి, అడ్వకేట్ జిట్టా భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండమడుగు నర్సింహ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాటూరి బాలరాజు, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, కాచరాజు కుమార్తె చందుపట్ల రజిని, పోలి శంకర్ రెడ్డి, జిట్టా యాదిరెడ్డి, నాయకులు మాయకృష్ణ, అక్కెనపల్లి లక్ష్మణాచారి, సోమచందర్ గుప్తా, సీపీఐ నాయకులు ఏశాల అశోక్,సెల్వరాజ్ పాల్గొన్నారు.



ఏం అభివృద్ధి చేశారని దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో 9ఏండ్లుగా ఏం అభివృద్ధి సాధించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న ఆరోపించారు.శుక్రవారం ఆయన తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని వైఎస్ఆర్‌టీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ 9 ఏండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దోచుకున్నారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేటి వరకు ఒక్కరికి కూడా ఉద్యోగాలు రాలేదని, ఇంటికో ఉద్యోగం ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎన్నికైన శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ 9ఏండ్లుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, బస్సు డిపో, బస్టాండ్, ఎస్సారెస్పీ జలాల ద్వారా తిరుమలగిరి, మాలిపురం, తొండ, తాటిపాముల, అనంతారం,నందాపురం చెరువులకు గోదావరి జలాల ద్వారా నీటిని రప్పిస్తామన్న హామీ నేటి వరకు అమలు కాలేదన్నారు.మున్సిపల్ కేంద్రంలో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని, సంత ప్రాంతంలోకి మార్చాలన్నా ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో స్థానికేతరుడైన శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌ను ఓడించాలని కోరారు.ఈ సమావేశంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఏపూరి సోమన్న, నాయకులు చింతకుంట్ల పరమేష్, మహేశ్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌సైట్స్ అబ్రాడ్ ఇమిగ్రేషన్ సేవలు ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నయనగర్‌లో ఇన్‌సైట్స్ ఇమిగ్రేషన్ సేవలను కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర దేశాలకు విద్య కోసం వెళ్లే విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన ఇన్సైడ్ సర్వీసెస్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజయ్‌రెడ్డి, జగదీష్‌లను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచ దేశాలలో సర్వీస్ అందించాలనే ఉద్దేశంతో ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కొరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, కో ఆప్షన్స్ సభ్యులు డాక్టర్ బ్రహ్మం, వార్డు కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, రామలక్ష్మీపురం బి ఆర్ ఎస్ అధ్యక్షులు అంజిరెడ్డి, భాస్కర రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులపోటీలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఎన్నెస్పీ క్యాంపు వెనక వైపున గల స్థలంలో మున్సిపల్‌చైర్మెన్ చందమల్ల జయబాబు అధ్యక్షతన ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ శ్రీమతి వల్లం శెట్ల రంగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు వల్లం శెట్ల రమేష్ బాబు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రదానం చేశారు. పోటీల యందు 8 మంది విజేతలను గుర్తించారు.విజేతలకు ఈనెల 16న పట్టణ ప్రగతి దినోత్సవం నాడు ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్‌భాషా, అలక సరిత, వేమూరి నాగవేణి, కుంకు సులోచన, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



పూజారిని వెంటనే అరెస్టు చేయాలి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ

హైదరాబాదు సరూర్నగర్‌లో బంగారు మైసమ్మ ఆలయంలో పూజారిగా పనిచేస్తున్న వెంకట సాయి కృష్ణ అప్సర అనే యువతని ప్రేమించి పెళ్లి చేసుకోమని అడిగినందుకు అత్యంత దారుణంగా హత్య చేశాడని, వెంకటకృష్ణ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పూజలు చేసే పుణ్యాత్ముడు అనుకుంటే ప్రాణాలు తీసే కిరాతకుడుగా మారాడని అత్యంత దారుణంగా చంపడమే కాక మ్యాన్ హోల్‌లో కుక్కి శవాన్ని దొరకకుండా కుట్ర చేశాడని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా మూడు నెలలలో నిందితునికి శిక్షలు పడే విధంగా చేయాలని కోరారు.

అంగన్‌వాడీ బడిబాట

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం చలకుర్తి సెక్టారు పరిధిలోని హిలకాలనీలో అంగన్‌వాడీ సెంటర్‌లో అనుముల ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారి గంధం పద్మావతి ఆధ్వర్యంలో అంగనివాడి బడిబాట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులకు విద్యతో పాటు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించాలన్న లక్ష్యంతో అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేశారని, చిన్నారులకు పోషక విలువలతో పాటు అందచేసే వసతులను వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గౌసియా బేగం, టీచర్ ఉమాదేవీ, ఆయా ఆశాలు, అంగన్వాడి టీచర్ రుక్మిణి, అంగన్వాడి ఆయా సరిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా హైవే

- స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలనివిజ్ఞప్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం జంకుతండ వద్ద వాజీరాబాద్ మేజర్ దగ్గర కోదాడ-జడ్చర్ల హై వే-167 ప్రమాదకరంగా మారింది. హై రహదారి నుండి ఇండస్ట్రియల్, జంకుతండకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయగా రహదారి దాటేటప్పుడు వేగంగా వస్తున్నా వాహనాలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు దాటే ప్రదేశంలో కనీసం స్పీడ్ బ్రేకర్లు కానీ ప్రమాద హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయలేదు. దింతో ఇప్పటికే ముగ్గురు మృతి చెందగా అనేక మంది గాయాల పాలు అయ్యారు.రహదారులు, భవనాలు శాఖ, హై వే అధికారులు తక్షణం స్పందించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్ నాయక్ కోరారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణం-చిట్యాల


చిట్యాల మండలం ఎలికట్టే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడిగల శీను ఇటీవల మరణించడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఎలికట్టే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగార్జున యాదగిర, చెరుకు సైదులు, కొండ వెంకన్న, కొండ శీను, కొండ రాములు, బిక్షం, వెంకన్న, క్రాంతి, లింగస్వామి గౌడ్, పెంటయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరుమడ్ల గ్రామంలో..

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామ పంచాయితీ కరోబార్ బెలజ అరుణ్ కుమార్ యాదవ్ సతీమణి బెలజ మమత మరణించడంతో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దైదా రవీందర్ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఉరుమడ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, పాల జనార్ధన్, రామారావు, రచ్చమల్ల శీను, నాగరాజు, మాజీ వార్డ్ నెంబర్ చెరుకు యాదమ్మ, శంకరయ్య, చెరుకు శంకర్, ఉయ్యాల శంకరయ్య, గంగపురం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం కరాటే : డీఎస్పీ

నవతెలంగాణ-దేవరకొండ



ఆడపిల్లల ఆత్మరక్షణకై కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని దేవరకొండ డిఎస్పి ఎం.నాగేశ్వరరావు తెలిపారు. శనివారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో జే కే ఏ జపాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ డివిజన్ స్థాయి స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్టును అధ్యక్షుడు ఎన్‌వీటీ, సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ నాగేశ్వరావు, ఎన్‌వీటి, రాష్ట్రప్రధనకార్యదర్శి రాపోలు సుదర్శన్ సభ్యులతో కలిసి విద్యార్థులకు కేటగిరి వైజ్ బెల్టు, సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న దశ నుంచే కరాటే వల్ల డిస్పిన్ ఏర్పడుతుందని, మానసికంగా శారీరకంగా ధృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, భాస్కర్‌రెడ్డి, తాళ్ల సురేష్, డైరెక్టర్ వాసు, రాక్ స్టార్ రమేష్, పి జె సామ్సన్, ఎస్ వెంకన్న, మహేష్ ,శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. సాములు గౌడ్, కరాటే మాస్టర్స్ ,శ్రీను, రమేష్, పవన్ కళ్యాణ్, కే సురేష్ ,కే సైదులు, జే ఆకాష్ ,వై ధనుష్, జి మహేశ్వరి , అంజి ,కే వెంకటేష్, జి వెంకటేష్, బాలు, పేరెంట్స్, క్రీడాకారులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.


జోరుగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

నవతెలంగాణ-పెద్దవూర



మండలం లోని పుల్యా తండ, ఊరబావి తండ,నీమానాయక్ తండ, చింతపల్లి తండ, కొత్తగూడెం, బట్టుగూడెం, చిన్న గూడెం, శిరసన గండ్ల, చిన్నగూడెం, ప్రాథమిక పాఠశాలల్లో, చలకుర్తి, పెద్దగూడెం, పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల,వెల్మగూడెం జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలల్లో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామప్రజలు తల్లితండ్రులతో కలిసి బడిబాటా కార్యక్రమం నిర్మావహించారు. బడీఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని తెలియచెప్పుతూ ప్రభుత్వం కల్పించే ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ వర్క్ బుక్, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్నభోజనము,మరియు డిజిటల్ తరగతులు ఆంగ్లమాధ్యమము లో తరగతుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ వర్ధన్, ధనలక్ష్మి రేణుక, వెంకటరమణ, భారతి, వెంకట్ రెడ్డి, ఝార్జీ,హిమావంత్ రెడ్డి, సక్క నాయక్, రాములు,చంద్రశేఖర్ అనురాధ,ఉపాద్యాయులు, ఎస్ఎంసి ఛైర్మెన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి




నవతెలంగాణ-కేతపల్లి

కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ యాత్రను విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వేదాసు వెంకయ్య పిలుపునిచ్చారు. కేతపల్లిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదాస్ వెంకయ్య మాట్లాడుతూ ఈనెల 17, 18 తేదీలలో కేతేపల్లి మండలంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించనున్నామని చెప్పారు. ఈ పాదయాత్రను ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ బోళ వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకట్ నరసయ్య యాదవ్, ఎండి యూసఫ్ జానీ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవం సందర్భంగా రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో గల మహిళా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్యాలయ కార్య నిర్వహణ ఇంజనీర్‌గా జి. యుగంధర్ రెడ్డి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్‌గా అశోక్‌రెడ్డి, అబ్జర్వర్‌గా గోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి కార్యాలయ ఈఈ పీపీ. సురేందర్, డీఏవో ఎస్. రవికుమార్, ఏఈఈ నరసింహారావు, శృతి, ఏఈ మహబూబ్ గౌస్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కే. కిరణ్ కుమార్, అరవింద్, ఉదయ్,శైలజ, లక్ష్మీ, శిల్ప, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

బడిబాట

నవతెలంగాణ-మిర్యాలగూడ

హనుమాన్‌పేట ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ రమాదేవి, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గోపనబోయిన నాగమణి ఆధ్వర్యంలో బడి బాట. ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమాదేవి మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండి 1 నుండి 5 వ తరగతి వరకు ఇంగ్లీష్ విద్యాను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. దీనితో పాటు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ మధ్యాహ్న భోజనం ఉంటుంది, అధిక ఫీజుల భారంతో ఇబ్బందులు పడుచున్న తల్లి దండ్రులకు,తమ పిల్లకు ఉచిత విద్యను అందిచడం జరుగుతుంది కావున ఈసదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, స్వాతి, పుష్పావతి, చిలుకూరి శ్యామ్, లింగయ్య, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలొచ్చేశాయ్..!

- జిల్లాకు చేరిన 91 శాతం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు
- 6 లక్షలా 59 వేల పుస్తకాలు పాఠశాలలకు పంపిణీ
- స్కూళ్ల ప్రారంభం రోజున విద్యార్థులకు అందజేత

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం స్కూళ్ల ప్రారంభమయ్యే రోజు పాఠ్య పుస్తకాలు అందించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత విద్యాసంవత్సరం సగం రోజులు గడిచినా పుస్తకాలు పూర్తిస్థాయిలో అందకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాంటి పరిస్థితి ఈ విద్యాసంవత్సరం ఏర్పడకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది 2వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ద్విభాషా పుస్తకాలు ఒకే పుస్తకంలో ఒకవైపు ఇంగ్లీష్ మీడియం, మరోవైపు తెలుగు మీడియం పాఠాలు అందించనున్నారు. పేజీల సంఖ్య, బరువు పెరుగడంతో ఆప్షన్స్ సబ్జెక్టులను (మ్యాథ్స్, సైన్స్, సోషల్) పార్ట్ 1, పార్ట్2 గా విభజించి విద్యార్థులకు అందించనున్నారు. మొదటి విడతగా పార్ట్- 1 పుస్తకాలు బడుల ప్రారంభోత్సవం రోజు జూన్ 12న విద్యార్థులకు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పార్ట్-2 పుస్తకాలను అక్టోబర్‌లో ఇవ్వనున్నారు.

మొదటి విడతలో 6 లక్షల పుస్తకాలు అవసరం

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పాటు కేజీబీవీ, రెసిడెన్షియల్, మైనార్టీ గురుకులాల్లో 1నుంచి 10వ తరగతి వరకు చదివే మొత్తం విద్యార్థులు



2,27,వేల 785మంది ఉన్నారు. వీరికి 7 లక్షల 19 వేల పైచిలుకు పుస్తకాలు అవసరం. ఇప్పటి వరకు జిల్లాలకు 6 లక్షల 59 వేల పుస్తకాలు 91 శాతం చేరాయి. జూన్ 12 వరకు వంద శాతం పుస్తకాలు వచ్చే విధంగా అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. వచ్చిన పుస్తకాలను ఆయా మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. బడులు ప్రారంభమైన రోజే విద్యార్థుల చేతిలో పుస్తకాలు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఆరు లక్షల 59 వేల పుస్తకాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వేశారు. మరో 3 రోజుల్లో మిగిలిన పుస్తకాలు రానున్నాయి. రాగానే పాఠశాలలకు పంపిణీ చేయనున్నారు.

2 నుంచి 9 వరకు ద్విభాషా పుస్తకాలు..

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి విద్యార్థులకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను అందిస్తున్నారు. 2 నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ద్విభాషా పుస్తకాలను అందిస్తున్నారు. మొదటి విడతలో పార్ట్-1 పుస్తకాలను జూన్ 12న అందించనున్నారు. పార్ట్-1 విభాగంలో 1వ తరగతి విద్యార్థులకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియం మొత్తం పుస్తకాలు, 2 నుంచి9వ తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లతో పాటు ద్విభాషా పుస్తకాలు 50 శాతం ఆప్షన్స్ సబ్జెక్టులు(మ్యాథ్స్, సైన్స్, సోషల్) పుస్తకాలు, 10వ తరగతి విద్యార్థులకు తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం మొత్తం పుస్తకాలను అందిస్తున్నారు. పార్ట్-2 విభాగంలో 2 నుంచి 9వ తరగతి వరకు సగం సిలబస్ పూర్తయిన తర్వాత మిగిలిన 50 శాతం ఆప్షన్ సబ్జెక్టుల పుస్తకాలను అందించనున్నారు.

స్కూళ్ల ప్రారంభం నాటికి విద్యార్థుల చేతిలో పుస్తకాలు

డీఈవో బొల్లారం బిక్షపతి



ఈ విద్యా సంవత్సరం బడులు ప్రారంభమైన రోజు నాటికి విద్యార్థుల చేతిలో పుస్తకాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మొదటి విడతలో 91 శాతం వరకు పుస్తకాలు వచ్చాయి. ఇంకో పది రోజుల్లో వంద శాతం పుస్తకాలు వస్తాయి. వీటిని జూన్ 11లోపు అన్ని పాఠశాలలకు చేరవేస్తాం. రెండో విడత పుస్తకాలు అక్టోబర్‌లో అందిస్తాం.

పునర్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

- నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 51 కేంద్రాలు..16,095 మంది అభ్యర్థులు
- 15 నిమిషాల ముందే గేట్ల మోసివేత
- ఎలక్ట్రానిక్ పరికరాల నిషేధం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్రంలో 503 గ్రూప్ వన్ సర్వీసుల ఉద్యోగాల భర్తీకి నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్షకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 51 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చెయ్యగా 16095 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. గత అక్టోబర్ 16వ తేదీన గ్రూపు -1 ప్రిలిమనరీ పరీక్షను నిర్వహించిన పరీక్ష పేపర్ లీకేజీతో పరీక్షను రద్దు చేసిన టీఎస్పీఎస్సీ నేడు తిరిగి పునర్ పరీక్షను నిర్వహిస్తోంది. ఈ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లను చేశారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్షను నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 15 నిమిషాల ముందే గేట్లను మూసివేస్తామని టిఎస్పిఎస్సి ప్రకటించింది. పరీక్ష సాఫీగా సాగేలా ఏర్పాటు చేయాలని ఇప్పటికే టీఎస్పీఎస్సీ తెలిపింది. టీఎస్పీఎస్సీ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ఇప్పటికే పలుమార్లు సమావేశాలను ఏర్పాటు చేసి పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

మరో మారు సమావేశం...

నేడు జరగనున్న గ్రూపు-1 ప్రీలిమినరీ పరీక్ష పై జిల్లా ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజర్ అధికారులతో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.



ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేయాలని సూచించారు. పరీక్షకు సంబందించి సమస్యలు తెలుపడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూం నెంబర్ 18004251442 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సి .సి. కెమెరాలు ఏర్పాటు చేసినట్లు,అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. పరీక్షకు అభ్యర్థులు సకాలం లో చేరుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని,షఉ వేసుకుని రావద్దని ఆదేశించారు. సెల్ ఫోన్ లు,ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రం బయట డిపాజిట్ చేసేందుకు కౌంటర్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోకి పోలీస్ శాఖ తనిఖీ చేసి పంపాలని,మహిళా అభ్యర్థుల తనిఖీ కోసం ప్రత్యేకంగా వైద్య ఆరోగ్య శాఖ,మహిళా ,శిశు సంక్షేమ శాఖ నుండి సెంటర్ కు ఇద్దరి చొప్పున విధులు నిర్వహించేందుకు కేటాయిస్తామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపును నిర్వహించాలని, అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఎదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డును, పాన్ కార్డు మినహా వెంటతీసుకురావాలని సూచించారు. పరీక్షకు ముందు ఓయంఆర్, హాల్‌టికెట్ పై బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేయాలని తెలిపారు. టీఎస్పీఎస్సీ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పరీక్ష కేంద్రం లో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందికి ఐ.డి.కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఐ.డి కార్డులు జారీ చేసిన అధికారులు,సిబ్బంది,పరీక్ష రాసే అభ్యర్థులు కాకుండా ఎవ్వరూ పరీక్ష కేంద్రం లో ఉండటానికి వీలు లేదని,పరీక్ష కేంద్రం లో పరీక్ష కు ముందు గానే లోపల ఎటువంటి వస్తువులు లేకుండా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఎవరికి కేటాయించిన విధులు వారే నిర్వర్తించాలని, ఇతరులకు కేటాయించ వద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చల్లని మంచీనిటిని అందుబాటులో ఉంచాలని, ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో కూడా పరీక్షా ముగిసే వరకు బయటకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు,విద్యుత్ సరఫరా లో అంతరాయం,ఇతర పరీక్ష కు సంబందించి ఎటువంటి సమస్య ఉన్నా కంట్రోల్ రూం నెంబర్ 18004251442 కు ఫోన్ చేయాలని, అధికారులు నోట్ చేసుకుని సమస్య పరిష్కరిస్తారని అన్నారు.జిల్లా ఎస్.పి.ఆపూర్వ రావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రం సమీపం లో ఉండే జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని ఆదేశించారు.

కూలీలకు 200 రోజుల పాటు పనులు కల్పించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్

నవతెలంగాణ-మునుగోడు

పాధి హామీలోప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 600 రూపాయలు దిన కూలి చెల్లించాలని వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మునుగోడు మండలంలోని గూడపూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కార్మికులనుదేశించి ఆయన మాట్లాడారు. ఉపాధి హామీలో పని చేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం కొలతలతో సంబంధం లేకుండా వేతానాలు చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసివేసే ఆలోచనతో క్రమేపి బడ్జెట్లో నిధుల కోత విధిస్తూ ఉండడం మూలంగా చేసిన పనులకు నెలలు తరబడి వేతనాలు రాకుండా పోయాయని వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం మూలంగా ఉపాధి కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని నీరు. నీడ. మెడికల్ కిట్టు లాంటి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన వేతనాన్ని



కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. పని చూపించని ఎడల నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టంలో ఉన్నది దాన్ని అమలకు, నోచుకోవడం లేదు తప్పక అమలు చేయాలని అలాగే అలాగే ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు చెల్లించి ప్రమాదంలో చనిపోతే 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి మహేష్ ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు సంగం గ్రామ అధ్యక్షురాలు జోగు అనురాధ, కార్యదర్శి దర్శనం లావణ్య, నాయకులు సోమగోని సత్యనారాయణ, మామిళ్ళ అనిత, దేసిడి యాదమ్మ మేకల మల్లమ్మ కొమ్మనబోయిన దేవేంద్ర, దెందే ఎట్టయ్య, దర్శనం కవిత, అక్కనపల్లి కవిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత కొలువు తీరిన టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. గ్రామాల్లో మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పూడిక తీయడం ద్వారా మండువేసవిలోనూ నీటితో కలకలాడుతున్నాయని ఆయన అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, యాదవులకు గొర్రెల పంపిణీ, ముదిరాజులకు చేపల పంపిణీ, పేదలకు ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలతో పాటు కులవృత్తులను ప్రోత్సహించేందుకు లక్ష రూపాయలు అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు పులి జగదీష్, ధర్మపాల్ రెడ్డి, గజ్జల జయమ్మకోటిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టి లారీ బోల్తా



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

డివైడర్‌ను ఢీ కొట్టి లారీ బోల్తా పడిన సంఘటన 65వ జాతీయ రహదారిపై మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామ సమీపాన శనివారం జరిగింది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుండి హైదరాబాద్ వైపు పార్సల్ లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఉండడంతో డివైడర్ను ఢీకొట్టాడు. దీంతో లారీ బోల్తా పడింది. ఎవరికి ఎలాంటి ప్రాణహనీ జరగలేదు. రోడ్డు వెంట లారీ పడిపోవడంతో జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బంది చోటుచేసుకుంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డుపై పడి ఉన్న లారీని పక్కకు తొలగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నల్లగొండ ప్రజలపై కేసీఆర్‌కి వివక్ష, కసి

- పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భట్టి విక్రమార్క

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లాలో ప్రధానమైన ఎస్ ఎల్ బీసీ టన్నెల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడంలో జిల్లా ప్రజలపై కేసీఆర్ వివక్షత, కసితో ఉన్నందునే ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. కేసీఆర్‌కు కాంగ్రెస్ భయం పట్టుకుందన్నారు. అన్ని అబద్ధాలు చెబుతూ పదేండ్లు కాలం గడిపారు అన్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 86వ రోజు శనివారం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో కొనసాగింది. దేవరకొండ పట్టణ శివారులోని బ్రిడ్జి తండా, బిచ్చ తండా ,దేవరకొండ పట్టణం మీదుగా కొండమల్లేపల్లి సమీపంలో భట్టి విక్రమార్క పాదయాత్ర బృందం రాత్రి బస



చేసింది. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం దేవరకొండకు చేరుకునే నాటికి వెయ్యి కిలోమీటర్లు పూర్తవుతున్న సందర్భంగా రాత్రి ఏడు గంటలకు పట్టణంలోని మీనాక్షి చౌరస్తాలో సభ నిర్వహించారు . ఈ సభకు రాజ్యసభ సభ్యురాలు రంజిత్ రంజన్ హాజరయ్యారు . ప్రజా యుద్ధ నౌక గద్దర్ కళాబృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా


నవతెలంగాణ-చండూర్

ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ పిలుపు మేరకు ఈనెల 12న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న భారీ ధర్నాను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ చండూరు మండల ప్రచార కమిటీ నాయకులు శ్రీశైలం మహారాజ్ అన్నారు. శనివారం కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు రాజేష్ మహారాజ్, మహేష్ మహారాజ్, శంకర్ మహారాజ్, నర్సింహా మహారాజ్, నగేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ డ్యాంను పాట్నా హైకోర్టు న్యాయమూర్తి ప్రభాత కుమార్ కుటుంబ సభ్యులతో శనివారం సందర్శించారు. విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి నిడమానూరు నజార్ అంజయ్య స్వాగతం పలికారు . అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బుద్ధవనంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై సురేష్ , ఆర్.ఐ.శ్రీనివాసరెడ్డి , విజయ్ విహార్ మేనేజర్ ఎల్ల స్వామి పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
ఆదివారం 11 జూన్ 2023



గీత కార్మికులకు అవకాశం కల్పించాలి

• తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు

ఎలుగూరి గోవింద్

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ ప్రభుత్వం బీసీ కులాలకు ఆర్థిక చేయూతనందించే పథకం కింద అందించే లక్ష రూపాయల పథకం రాష్ట్రంలోని గీత కార్మికులకు వర్తింపజేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుగూరి గోవిందు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో గీత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నాటి బ్రిటిష్, నిజాం కాలం నుంచి ప్రభుత్వాలకు పన్ను కట్టిన ఏకైక కులవృత్తి గౌడ కులస్తుడన్నారు.ప్రస్తుతం గీత కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.రోజుకు మూడుసార్లు తాటిచెట్టు ఎక్కి దిగి చావుతో పోరాడతాడని ఇంటికి వచ్చేదాకా నమ్మకం లేని ఏకైక వ్యక్తి ఒక్క గీత కార్మికుడైనన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి కులవృత్తిని నిర్లక్ష్యానికి గురి చేయడం తగదని విమర్శించారు.త్వరలో బీసీ కులాలకు అందించే లక్ష రూపాయల పథకంలో గీత కార్మికులను కూడా వర్తింపజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుణగంటి కృష్ణ, సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం మాజీ డైరెక్టర్ రాపర్తి సత్తయ్య, పొడిశెట్టి వెంకన్న,రాపర్తి నాగయ్య, నర్సింగ్‌నాగయ్య, రాపర్తి లచ్చయ్య,రాపర్తి లింగయ్య, పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

నవతెలంగాణ-నాగారం

మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సామాజిక కార్యకర్త వేర్పుల సుకుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని బిక్కెరు వాగు నుండి రోజుకు సుమారు 50 నుంచి 60 ఇసుక ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నాయని అన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించడం లేదని ఆరోపించారు. నెలవారిగా మమ్ముళ్లుఇచ్చే ఇసుక ట్రాక్టర్లను పోలీసులు వదిలిపెడుతూ, పేరబోయిన గూడెం గ్రామస్తులకు చెందిన ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారా ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బి క్కే ర్ వాగుల నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కోరారు.



ప్రారంభానికి ముస్తాబైన కంఠమహేశ్వర ఆలయం

• 200 మంది భక్తులు మాలధారణ

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామంలో నిర్మాణం పూర్తయి శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఈ నెల 14వ తేదీన ఏకాదశి అశ్విని నక్షత్ర యుక్త సింహాలగ్నమున దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం నూతన ఆలయంలో మామిడి తోరణ అలంకరణ గౌడ కులస్తులు 200 మంది మాల ధరించారు. 11వ తేదీన స్వరమాంబ నాటక దేవి నాటకం, 12 వ తేదీన సర్వ దేవత మూర్తుల అగ్ని హెూమం, 13వ తేదీన దేవతామూర్తుల విగ్రహాలు గ్రామముల ఊరేగింపు, 14వ తారీఖున జలబిందల ప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ సాయంత్రం బోనాల గంపలు కళ్యాణం అనంతరం బలి కార్యక్రమము జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి గుంత కండ్ల జగదీశ్‌రెడ్డి 14వ తారీకు పాల్గొంటారని ఆలయ కమిటీ తెలిపారు. మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమము జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలాధారణ స్వాములు, గ్రామంలో గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అన్ని బీసీ కులవృత్తుల వారికి ప్రభుత్వ ఆర్థికసాయం వర్తింపజేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించడం చాలా సంతోషించదగ్గ విషయం, కానీ బీసీ కులాలలో కొన్ని కులాల వారికి మాత్రమే ఇస్తామని జీవో విడుదల చేయడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతినారాయణగౌడ్ అన్నారు.ముఖ్యంగా బీసీలలో ఎక్కువ శాతం ఉన్న గౌడ్, ముదిరాజ్, యాదవ, పద్మశాలి, మున్నూరు కాపు తదితర కులాల వారిని చేర్చకపోవడం వలన తీవ్ర నిరాశకు గురవుతున్ననారు.బీసీలు అంటేనే వెనకబడిన వారని, అలాంటి వెనుకబడిన కులాలన్నింటికీ పథకం వర్తింపజేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ పునరాలోచించి, మిగతా అన్ని కులాలను కూడా ఈ పథకంలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి ఎంతోమంది బీసీ బిడ్డలు ప్రాణ త్యాగం చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే, అలాంటి బీసీలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సవతి తల్లి ప్రేమ చూపించడం సరియైన పద్ధతి కాదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు స హృదయంతో ఆలోచించి బీసీలలో ఉన్న అన్ని కులాలకు ఈ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

బడుగుల కోసం అనునిత్యం పరితపిస్తున్న నాయకుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-తిరుమలగిరి



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు తిరుమలగిరి పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే సెంటర్‌లో కార్యకర్తల సమక్షంలో బర్త్ డే కేక్ కటింగ్‌తో పాటు మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ఎల్సోజు చంటిచారి,కొత్తగట్టు మల్లయ్య, పత్తేపురం యాదగిరి,అంబాటి మహేష్‌గౌడ్, కాసాని శ్యామ్ యాదవ్, శీలం ఉపేందర్‌గౌడ్, వంగరి బ్రహ్మం,తాళ్లపల్లి లింగయ్య గౌడ్,ముద్దంగుల యాదగిరి,గణేష్ పాల్గొన్నారు.



మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ఆత్మకూరుఎస్ : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మజ్జిక పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, మేడి ఫౌండేషన్ చైర్మెన్ మేడి కృష్ణ ,గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి,బైరెడ్డి వెంకరెడ్డి, ఫణినాయుడు, శ్రీను, వీరారెడ్డి, రమేష్, నరేష్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి



• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు ముందస్తుగా అందుబాటులో ఉంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు నకిలీ విత్తనాలు, పురుగుల మందుల బెడద లేకుండా చూడాలని కోరారు.మార్కెట్‌లో విచ్చలవిడిగా నకిలీ విత్తనాలు, పురుగుల మందులు చలామణి అవుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా ఫెర్టిలైజర్స్ షాపుల లో తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏండ్లవుతున్నా నేటికీ రుణమాఫీ చేయకపోవడం పట్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతుధర కల్పించాలని కోరారు.ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయినప్పటికీ నేటికీ అనేకమంది రైతాంగానికి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రభుత్వం తక్షణమే ఐకేపీ కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో హడావుడి చేస్తున్నారు తప్ప ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.గృహలక్ష్మీపథకం కింద ఇంటి స్థలం కలిగిన ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాలలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవినీతి, అక్రమాలు జరిగాయని వీటిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అన్ని గ్రామాలలో విస్తృతంగా దళిత బంధును దళితులందరికీ ఇవ్వాలని కోరారు.బీసీ కులాలకు లక్ష రూపాయలు ఆర్థికసహాయం అందిస్తామని ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని, కానీ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కులాలకు మాత్రమే లక్ష రూపాయలు ఇస్తున్నామని జీవో జారీ చేయడం తగదని, బీసీ లలో ఉన్న అన్ని కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోటగోపి,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, కొప్పులరజిత, బెల్లంకొండ సత్యనారాయణ, పల్లెవెంకటరెడ్డి, వట్టపు సైదులు, జిల్లపల్లి నర్సింహారావు,వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్ ,వీరబోయిన రవి,పులుసు సత్యం, మిట్టగడుపుల ముత్యాలు, చిన్నపంగా నరసయ్య, నాయకులు చందా చంద్రయ్య,సిరికొండ శ్రీను,నాగటి రాములు, జి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన అందించడానికి సీఎం కేసీఆర్ కృషి

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-అనంతగిరి



పారదర్శక పాలన అందించడానికి సీఎం కృషి మరువలేనిదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కొనియాడారు. తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమీనాబాద్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణా సుపరి పాలన దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని తొమ్మిదేండ్లు పూర్తిచేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సమష్టి కృషితో నేడు తెలంగాణ అన్నిరంగాల్లో అత్యద్భుతంగా ఫలితాలను సాధిస్తూ ప్రథమ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వేనేపల్లి వెంకటయ్య, తాసిల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో విజయ, సర్పంచులు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, లీలావతి బాబురావు, వెంకటప్పయ్య, వెంకన్న, భూపతి, వెంకటేశ్వర్లు, రాఘవరెడ్డి, ఎంపీటీసీ జానకినారాయణరెడ్డి, కృష్ణవేణి హరీష్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, విశ్వేశ్వరరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, బుర్ర నర్సిరెడ్డి, పుల్లయ్యగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా



• కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

బాలఉగ్రలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయంలో తన జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలిసి అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు నివాసంలో కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు భాషబోయిన భాస్కరరావు, గ్రామశాఖ అధ్యక్షులు రావుల వెంకటేశ్వర్లు, అనంతగిరి జెడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాసరెడ్డి, చిలుకూరు జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ గరినే కోటేశ్వరరావు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, కరక్కాయల గూడెం సర్పంచ్ నూకల యుగంధర్ రెడ్డి తదితరులు మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

కోదాడరూరల్: సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కారం చేసుకుందుకు కక్షిదారులకు రాజీ మార్గమే రాజ మార్గం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యామ్ సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్యలు అన్నారు. మెగా లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం పట్టణంలోని కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో కక్షిదారులు రాజీ చేసుకొని తమ సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ సందర్భంగా కోదాడలోని అన్ని కోర్టులలో సుమారు 800 కేసు లు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ సాధు శరత్ బాబు, లోక్ అదాలత్ సభ్యులు తమ్మినేని హనుమంత్ రావు,ఆవుల మల్లికార్జున రావు, ఎన్. పద్మ, ఎం. సంధ్య, పలువురు జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రచ్చబండను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ పౌర స్పందన వేదిక తుంగతుర్తి ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ముఖ్య అతిథులు టీపీఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు ఏ.నర్సిరెడ్డి ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో నిర్వహించే రచ్చబండ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీపీఎస్వీ జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి కోరారు. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ రంగాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రశోభ, ఎంపీటీసీ కోర్ల ప్రవీణ్, టీపీఎస్వీ తుంగతుర్తి ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు పి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జే.దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం

• విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతో గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట మండలపరిధిలోని కాసరబాదగ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులు వాసా లింగయ్య, లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్వాస కృష్ణకమల్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఊర ముత్యాలమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠకార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన జలబిందెల కార్యక్రమంలో సూర్యాపేట జెడ్పీటీసీ జీడిభిక్షంతో కలిసి మంత్రి సందడి చేశారు.అదేవిధంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు రేణుక నరేష్, ఎంపీటీసీ బంటు సైదులు నాగమ్మ,ఉపసర్పంచ్ కోతి గోపాల్‌రెడ్డి, రమణారెడ్డి,వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సాంబాచారిని పరామర్శించిన మంత్రి

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రజ్యోతి రూరల్ రిపోర్టర్, సూర్యాపేట రూరల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సాంబాచారిని శనివారం కాసరాబాద్ గ్రామంలోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు.ఆయన వెంట జెడ్పీటీసీ జీడిభిక్షం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సంకరమద్ది రమణారెడ్డి, నాయకులు కొల్లు నరేష్, బంటు సైదులు, నాగరాజు, చందు తదితరులు ఉన్నారు.



వికలాంగులకు పింఛన్ల పెంపునిర్ణయం హర్షనీయం

నవతెలంగాణ-తుంగతుర్తి

వికలాంగులకు పింఛన్ల పెంపు నిర్ణయం ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వ మానవీయతకు నిలువెత్తు నిదర్శనమని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.వికలాంగుల సంక్షేమం కోసం రూ.3116లు పింఛన్ నుండి రూ.4116కు పెంచిన సందర్భంగా శనివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాడికొండ సీతయ్య,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, గానుగబండ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ గోపకం రమేష్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్, చందా వెంకన్న, కేతిరెడ్డి లతా విజయకుమార్‌రెడ్డి, గునిగంటి యాదగిరి, వికలాంగుల మండల అధ్యక్షులు గుండాల కొమరయ్య,గుండగాని దుర్గయ్య, శ్రీహరి, తడకమల్లరవికుమార్, పోలేపాక పరమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు,వికలాంగులు పోలేపాక మధు, గుండగాని ఉపేందర్,కొల్లూరి అంజయ్య,బొల్లోజు రామేశ్వరి,బోనగిరియాకమ్మ, ఎర్రోజు ధనమ్మ, నాయకులు రమేష్,ఉప్పలయ్య, సైదులు, భాస్కర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ సామాజికంగా ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారి జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు గుండాల కొమరయ్య అన్నారు.మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.



సూర్యాపేట: సీఎం కేసీఆర్ వికలాంగుల పింఛన్లు రూ.3016 నుండి రూ.4016 కు పెంచడం హర్షణీయమని వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు నయీమ్ అన్నారు.బీఆర్‌వీఎస్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర సీఎం కేసీఆర్,మంత్రి జగదీశ్‌రెడ్డి,వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవారెడ్డిల చిత్రపటాలకు ఆయన పాలాభిషేకంచేశారు.ఈ కార్యక్రమంలో ఏలే జానయ్య, శ్రీనివాస్‌చారి,వల్లపు లింగయ్య,ఖయ్యూంపాషా, మల్సూర్,కుర్రి నాగయ్య,బైరు వెంకన్న,గొర్రె ముచ్చు రవికుమార్,ఫరీద్ బాబా, అఖిల్, జానీ,సుల్తాన్ పూర్ గురునాద్, శ్రీనివాస్, రాజశేఖర్,రామ్‌కుమార్,సాయి,మహిళా విభాగం నుండి సుశీల,అర్షియ, మేడిపల్లి నాగమణి,కృష్ణవేణి, సరితా,ఉమ,కవిత తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలో వికలాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కారక్రమంలో రాష్ట్ర నాయకులు నెంద్రా, బీఆర్ఎస్ నాయకులు నేంద్రా మల్లారెడ్డి, స్థానిక ఎంపీటీసీ పన్నాలర మామల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బద్దం వెంకట్‌రెడ్డి, వికలాంగుల నాయకులు ఇమ్మారెడ్డి నవీన్‌రెడ్డి,నారాయణ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బస్సు

కోదాడరూరల్: పట్టణంలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొట్టడంతో 13 మందికి గాయాలు అయిన సంఘటన శనివారం తెల్లవారు జామున జరిగింది. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళుతున్న నవయుగ ప్రయివేటు ట్రావెల్ బస్సు అదే మార్గంలో ముందు ఆగి ఉన్న లారీని బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 13 మందికి గాయాలు కావడంతో 108 సహాయంతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. గాయాలైన వారిలో హైదరాబాద్‌కు చెందిన వారు ఇద్దరు ఉండగా రాజమండ్రి, కాకినాడ, మండపేట, కృష్ణాజిల్లా, సూర్యాపేటకు చెందినవారు ఉన్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని టౌన్ పోలీసులు తెలియజేశారు.



ఇండ్లు కట్టుకోవడానికి పరిహారం ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులకు ఇండ్లు కట్టుకొనుటకు పరిహారం ఇప్పించాలని కోరుతూ శనివారం వడపర్తి ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలాసత్పతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్‌లో గ్రామం పూర్తిగా ముంపునకు గురవుతున్నదన్నారు.పునరావాస కేంద్రంగా నూతన గ్రామం హుస్సేనబాదులోని 107 సర్వే నెంబర్‌లో 1067 ప్లాట్లు 200 గజాల చొప్పున కేటాయించారని తెలిపారు.ఇండ్లు కట్టుకోవడానికి పరిహారంగా రూ.10 లక్షలుఇవ్వాలని కోరారు.గతంలో కలెక్టరేట్ వద్ద 48 గంటల దీక్ష చేసినప్పుడు గ్రామాన్ని సందర్శించే ప్లాట్‌లో ఇండ్లు కట్టుకోవడానికి పరిహారం ఇప్పిస్తామన్న విషయాన్ని గుర్తు చేశారు.పరిహారం ఇంతవరకు అందలేదన్నారు.కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం అందించే నష్టపరిహారం చెల్లించడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు ఎల్లమ్మ, బాలమణి, అండాలు పాల్గొన్నారు.



రాజీమార్గమే రాజమార్గం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాజీవ్ మార్గమే రాజమార్గమని ఆలేరు జూనియర్ సివిల్‌జడ్జి సూర సుమలత అన్నారు.మండల కేంద్రంలో శనివారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ తాత్కాలిక కోపతాపాలను విడనాడాలన్నారు.శాంతియుతంగా సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది రావుల రవీందర్‌రెడ్డి అధ్యక్షతన అదాలత్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై వెంకటశ్రీను, బార్ జనరల్ సెక్రెటరీ గొట్టిపాముల సాయికృష్ణ , లోక్ అదాలత్ సభ్యులు గణేష్. న్యాయవాదులు కేవీ.ప్రసాద్, హరికృష్ణ, వంగరి శివకుమార్, రవికుమార్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ జన్మదిన వేడుకలను శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కనకరాజు, రామకృష్ణ, ఇందిర, రాహుల్‌రెడ్డి, మల్లేష్,మహేందర్, స్వప్న, మీనా,సర్వర్‌నాయక్, శ్రీలత,తిరుమలచారి, శ్రీకాంత్‌రెడ్డి,సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గంధమల్ల అశోక్ జన్మదిన వేడుకలను శనివారం మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఎజాజు,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీలం వెంకటస్వామి, యువజన విభాగం మండల అధ్యక్షుడు లోకేష్,ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సుంకరి విక్రం,గ్రామ శాఖ అధ్యక్షులు కంతినాగరాజు, లగ్గాని మురళి, ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

బడుగు బలహీన వర్గాల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీడిత వర్గాలపట్ల అనుసరిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా రెండు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్మాణం చేస్తున్న బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం రాజపేట మండలకేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్లలింగం, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు రావులశ్రీనివాస్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు రావుల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ-మోత్కూర్

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ప్రమాద బీమా అమలు చేయడానికి నిర్ణయించిందని, టీసీఎస్ లైసెన్స్ కలిగి గీత సొసైటీల్లో సభ్యత్వం ఉన్న గీత కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని మోత్కూర్ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దరఖాస్తు చేసే కార్మికులు ఆధార్ ,సభ్యత్వ ఐడీ కార్డ్, నామిని ఆధార్ ,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ పత్రాలను జత చేసి బీమా ఫారం నింపి మోత్కూర్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు.ఎక్సైజ్ శాఖ మోత్కూర్‌సర్కిల్ పరిధిలోని మోత్కూర్, గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూర్, వలిగొండ మండలాలకు చెందిన గీత కార్మికులు దరఖాస్తులు చేసుకోవాలని, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్‌కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన కూరెళ్ల ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కౌన్సిలర్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, కూరెళ్ల ఐలయ్య, కూరెళ్ల వీర పెద్దులు, పెద్దరాములు, యాదయ్య పల్లె భిక్షం, కూరెళ్ల సైదులు, సుక్కఅశోక్, కూరెళ్ల ఇంద్రశేఖర్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దశాబ్ది ఉత్సవాలు

అడ్డగూడూరు: మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీపీ దర్శనాల అంజయ్య మండల అభివృద్ధి గురించి మాట్లాడుతూ సుపరిపాలన గురించి వివరించారు.అనంతరం సుపరిపాలన దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథనాయక్, ఎంపీడీవో చంద్రమౌళి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అంథోని మాదాను, ఎంపీఓ ప్రేమలత, మధుర, ఏవో అరుణకుమారి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, బట్టవెంకటయ్య బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో సుపరిపాలన

- అభివృద్ధిలో అధికారుల పాత్ర అమోఘం
- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



స్వరాష్ట్రంలో సుపరిపాలనకు కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రం చక్కటి తార్కాణమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశబ్ద ఉత్సవాలలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. వికేంద్రీకరణతో పాలనను ప్రజల చెంతకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే నని ఆయన కొనియాడారు. అభివృద్ధి లో అధికారుల పాత్ర అమోఘమని, 2014 కు పూర్వం విద్యుత్ శాఖా పై పిడుకిలెత్తిన చేతులే దశాబ్దిఉత్సవాలలో హారతులు పడుతున్నారన్నారు. ప్రజలు, అధికారులు కలిసి సాధించిన ఫలితాలను ఉత్సవాలుగా నెమరువేసుకోవడం, కలిసి సంబురాలు చేసుకోవడం ఎక్కడా ఉండదని, ఒక్క తెలంగాణలోనే సాధ్యమైందని ఆయన చెప్పారు.21 రోజులు నిర్వహించుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. నూతన జిల్లాల ఏర్పాటులో ఎక్కువ లాభపడింది యాదాద్రి భువనగిరి జిల్లా అని తెలిపారు. నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టరేటు సముదాయాన్ని చూసి ఇతర రాష్ట్రాల సందర్శకులు కలెక్టరేటా లేక సచివాలయమా అని ఆశ్చర్యపోతున్నారన్నారు.వారం రోజులుగా వివిధ శాఖలు జరుపుకుంటున్న ఉత్సవాలు రాష్ట్ర ప్రగతిని సూచిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో 9 ఏండ్లుగా ఎన్నో విజయాలు సాధించామన్నారు.కలెక్టర్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చక్కగా వివరించారన్నారు.ఒకప్పుడు ప్రభుత్వం అంటే ఎక్కడ ఉంటదో అనుకునే వారని, కానీ ఇప్పుడు మీట నొక్కితే, ఒక మెసేజ్ పెడితే జిల్లా కలెక్టరుతో సహా జిల్లా అధికారులు వెంటనే స్పందిస్తున్నారని, ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతో అద్భుతంగా పనిచేస్తున్నారని తెలిపారు.భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం సాధించుకున్నాక ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు వుండాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అని, కలలో కూడా ఎవరూ ఊహించలేదు భువనగిరి జిల్లా అవుతుందని, కలెక్టరు, డిసిపి వస్తారని అనుకోలేదని, ఒకప్పుడు కలెక్టరు, ఎస్పి లను కలువాలంటే కష్టసాధ్యమయ్యేదని, ఈ రోజు వారిని కలువడం ప్రజలకు సులువు అయ్యిందని, ముఖ్యమంత్రి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకొని ప్రజలకు సుపరిపాలన అందిస్తు న్నారని, కొత్తగా ఏర్పడిన చిన్న గ్రామ పంచాయతీలుఅభివృద్ధి చెందుతున్నాయన్నారు.తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని, చిన్న రాష్ట్రాలు, జిల్లాల ఏర్పాటు వలన అభివృద్ధి జరుగుతుందన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలను కేసీఆర్ నెరవేర్చారని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడడానికి జిల్లా మంత్రి ముఖ్య కారణమని, వారి ప్రయత్నమే జిల్లాగా మారిందన్నారు. గంధమళ్ల, బస్వాపూర్ రిజర్వాయర్లు పూర్తి అయితే ఇంకా అభివృద్ధి, వరి దిగుబడి అధికమవుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గతంలో 334 గ్రామ పంచాయితీలు వుంటే కొత్తగా 87 గ్రామ పంచాయితీలు ఏర్పాటు అయ్యాయని, అందులో 37 తండాలు గ్రామ పంచాయితీలుగా మారా యన్నారు. తద్వారా పరిపాలనలో పారదర్శకత పెరిగిందని తెలిపారు.మీసేవ నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ బీకునాయక్, మున్సిపల్ చైర్మెన్లు ఆంజనేయులు, వెన్‌రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అమరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లాకన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

నేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రూ.2 లక్షలివ్వాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడుగు శంకరయ్య

నవతెలంగాణ రామన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం చేనేత వృత్తిదారులకు, కార్మికులకు పెట్టుబడి సాయం కింద రూ.2 లక్షలు ఇవ్వాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడుగు శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేతి వృత్తులకు పెట్టుబడి సాయాన్ని చేనేత కార్మికులకు కూడా ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన లక్ష రూపాయల సాయంలో నేత కార్మికులకు వర్తింపజేయక పోవడం బాధాకరమన్నారు.చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి, నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో చేనేత కేంద్రాలలైన భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట, గద్వాల, నారాయణపేట, వరంగల్, సిద్దిపేట, నిర్మల్, రంగారెడ్డి మొదలగు జిల్లాలలో సంఘం విస్తరించాలని ఆయన కోరారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత వృత్తిదారులకు భీమాను అమలు చెయ్యాలనీ, చేనేత మిత్ర, నూలుపై సబ్సిడీ ప్రతి నెల అన్ని మగ్గాలకు అందేలా చూడాలని, జీఎస్టీ చేనేత పై పూర్తిగా తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత నాయకులు మిరియాల భాస్కర్, గంజి అశోక్, పుల్లారావు, గంజి సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ క్విజ్ కాంపిటేషన్‌లో పాల్గొనండి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేలుకొల్పడానికి రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్ ఈ నెల 18న నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.శనివారం స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల



సమావేశంలో మాట్లాడారు.ఈ కాంపిటీషన్‌లో 60 ప్రశ్నలు 60 నిమిషాల్లో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.రిజిస్ట్రేషన్ వెబ్ లింకుతో కూడిన ఎస్ఎంఎస్‌లు పొందడానికి 7618989 కి మిస్ కాల్డ్ ఇవ్వాలని కోరారు.16 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు వయస్సు ఉన్న యువతీ యువకులు ఈ నెల 17 లోపల రిజిస్ట్రేషన్ చేసు కోవాలన్నారు.విజేతలకు ప్రతి నియోజకవర్గానికి లాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లెట్‌తో పాటు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ప్రత్యేక బహుమతులు ఒక ఎలక్ట్రికల్ స్కూటర్ అందజేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. యువత లు ప్రోత్సహించడానికి వారిలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి ఈ యొక్క పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఎంబీసీలకు ఇచ్చే లక్ష రూపాయల రుణం సరిపోదని తెలిపారు .వారికి ప్రోత్సహించే విధంగా లేదని ఎలక్షన్ల కోసం ఈ యొక్క డ్రామాలు ఆడుతున్నాడని విమర్శలు చేశారు.ఎంబీసీలకు ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణానికి అయ్యే ధనాన్ని రుణంగా ఇవ్వాలన్నారు.ఎలక్షన్లు వచ్చాయని తిరిగి గొర్రెల మేకల పంపకానికి శ్రీకారం చుట్టారని ఎద్దేవా చేశారు.ఎక్కువగా పోరాడితే చీప్‌గా ఉంటుందన్నారు.త్రిబుల్ ఆర్ విషయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎక్కువగా పోరాడితే చీప్‌గా ఉంటుందని అసహనం వ్యక్తపరిచారు.రైతులకు న్యాయం చేయాలని అడిగితే అరెస్టు చేయడం బాధా కరమన్నారు.అరెస్టు చేసిన రైతులకు బెయిల్ పొందడానికి ఇవ్వడానికి తమ పార్టీ తరఫున కృషి చేస్తున్నామని తెలిపారు.బాధిత కుటుంబాలను కలిసి వారిని ఓదార్చామని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బిస్కుంట సత్యనారాయణ, నాయకులు కుక్కదూకు సోమయ్య, వెంకటేశం, బెండ శ్రీకాంత్, ఎన్.విద్యాసాగర్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలోని 11వ వార్డును ఆయన సందర్శించారు.వార్డులో నిర్మాణం జరిగిన సీసీరోడ్లు, డ్రయినేజీని పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడారు. వార్డులో సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలి ఉన్న సమస్యలను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పాలోజు శ్రీధర్‌బాబు, సుల్తాన్ రాజు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ,నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, చిరందాసు ధనుంజయ, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, ఉడుగు మల్లేష్, బొడిగె బాలకృష్ణ, ఎంఎస్.గౌడ్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, చింతకింది పాండుగౌడ్, తాడూరి పరమేష్, తొర్పునూరి వెంకటేష్, కొండె శ్రీశైలం, గోశిక రవి, భాస్కర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ

పట్టణ కేంద్రంలో ఇటీవల భారీఎత్తున గాలి వాన రావడంతో ఉండాడి యాదమ్మ ఇండ్లు పూర్తిగా ధ్వంసమైంది.శనివారం కాంగ్రెస్ జిలాల అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇంటిని సందర్శించి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట వైస్‌ఎంపీపీ బాతరాజు ఉమా బాలరాజు, సర్పంచ్ లలిత, ఎంపీటీసీలు యశోధ, భాగ్యం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరామ ట్రాక్టర్ యూనియాన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రంలో శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా దాసరి బాలరాజు,ప్రధాన కార్యదర్శులుగా సోమిరెడ్డి పురుషోత్తంరెడ్డి,గూడెపు మహేష్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పూజారి సైదులు, దాసరి బాలనర్సయ్య,దాసరి బాలకృష్ణ, తుప్పతి నరసయ్య, మల్లయ్య, బైరెడ్డి శ్రీనివాస్, నేరటి రమేష్, చిన్నం వీరస్వామి పాల్గొన్నారు.





14,15,16వ తేదీలలో..

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులు

- రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 14. 15,16వ తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ పిలుపునిచ్చారు.ఆ సంఘం జిల్లా కమిటిసమావేశం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి అధ్యక్షతన సుందరయ్యభవన్ భువనగిరిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాలపై నికరంగా రైతుల పక్షాన నిలబడి పోరాడుతున్నది తమ సంఘమేన్నారు.కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ వ్యవసాయరంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్‌సంస్థలకు అప్పజెప్పే చర్యలకు పూనుకుంటుందని దీనికి వ్యతిరేకంగా అఖిల భారత కిసాన్ సభ నేతృత్వంలో 506 రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ కేంద్రంగా 13 మాసాలపాటు వీరోచితంగా పోరాటాన్ని కొనసాగించి ఈ పోరాటంలో 730 మంది రైతుల ప్రాణాలు కోల్పోయారని రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలను వెనక్కు కొట్టి మోడీ ప్రభుత్వాన్ని మెడలు వంచి భారత రైతాంగానికి క్షమాపణలు కోరాల్సిన పరిస్థితిని తీసుకొచ్చిందని స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే భారత ప్రభుత్వం పైన ప్రజాస్వామ్య పద్ధతిలో సుదీర్ఘంగా పోరాడి సాధించిన గొప్ప పోరాటం ఢిల్లీ రైతాంగ పోరాటం. ఇటువంటి గొప్ప పోరాటానికి విజయానికి కీలక పాత్ర పోషించింది అఖిల భారత కిసాన్ సభ విద్యుత్ చట్టం సవరణ పేరుతో పార్లమెంటులో తనకున్న అదికారమందబలంతో నయవంచనకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.విద్యుత్‌ను ప్రైవేటీకరించి రానున్న రోజుల్లో రైతుల మోటార్ పంపుసెట్లకు మీటర్లు బిగించి యూనిట్ల వారీగా బిల్లులు దండుకోవాలని చూస్తున్నదని ఇలాంటి రైతు వ్యతిరేక చట్టాలని రైతాంగం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయమంటే చేతగాని ప్రభుత్వం గత ప్రభుత్వాల హయాంలో రైతులకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు,వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై సబ్సిడీ తో రైతు లకు అందించే వాటికి ఎగ నామం పెట్టిందని అన్నారు. ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులలో రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న పంటలబీమా, రుణమాఫీ, పోడు భూములపట్టాలు, రైతు బంధు, కొత్త రుణాలు మంజూరు, ధాన్యం కొనుగోలు అవకతవకలు మొదలైన వాటిపై సమగ్రంగా చర్చించి రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం చేయడానికి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మంగ నర్సింహులు, బూరుగు కృష్ణా రెడ్డి, కోట రామచంద్రా రెడ్డి గన్నే బోయిన భాస్కర్, కొండా అశోక్ జిట్టా అంజిరెడ్డి పాల్గొన్నారు.



కక్షిదారులకు లోక్‌అదాలత్ ఒక మంచి వేదిక

నవతెలంగాణ-రామన్నపేట

సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కక్షిదారులు లోక్ అదాలత్ ఒక మంచి వేదిక అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివీల్ జడ్జ్ చందన సూచించారు.శనివారం నేషనల్ లోక్ అదాలత్‌లో భాగంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో లోక్ అదాలత్‌ను మండల్ లీగల్ సర్వీస్ కమిషనర్ చైర్మెన్ ప్రదీప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షణికావేశంలో జరిగిన ఘర్షణల తాలూకు కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.అదాలత్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జిలో 51 కేసులు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 1487 కేసులు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిలో 222 కేసులు పరిష్కరించామన్నారు.అనంతరం గతేడాది రాష్ట్రంలో యాదాద్రి జిల్లా 4వ స్థానం రావడానికి కృషి చేసిన వారందరికీ ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి శోభన్‌బాబు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గోవర్ధన్, పి.యాదగిరిస్వామి, జినుకల ప్రభాకర్, నకిరేకంటి మొగులయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, దినేష్, స్వామి, సత్తయ్య, సీఐ మోతీరామ్, ఎస్సై లక్ష్మయ్య, పీపీ అవినాష్, ఖాజా, సూపరింటెండెంట్స్ గంగాభవాని, భిక్షంరెడ్డి, పాల్గొన్నారు.



ఓబీసీ మండలఅధ్యక్షుడిగా నర్సింహాగౌడ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ భువనగిరి మండల అధ్యక్షుడుగా భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన మచ్చ నర్సింహాగౌడ్‌ను నియమిసూ జిల్లా అధ్యక్షులు గోదా రాహుల్‌గౌడ్ నియామకపత్రం అందజేశారు. శనివారం భువనగిరి పట్టణంలోని రహదారిబంగ్లాలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహాగౌడ్ మాట్లాడారు.2024లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో తన నియామకానికి కృషిచేసిన డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి, పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బెండే శ్రీకాంత్, సిరికొండ శివకుమార్, గుమ్మడెల్లి రమేష్, పరమేష్ పాల్గొన్నారు.

పిడమర్తి రవికి సన్మానం

నవతెలంగాణ-మోత్కూర్

పిడమర్తి రవి శనివారం మోత్కూర్ రాగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేడె మహేందర్, నాయకులు చుక్క శ్రీకాంత్, కూరేళ్ల కిరణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కు చెందిన కూరెళ్ల ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి, తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రబెల్లి కృష్ణ మాదిగ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



ధర్మ సమాజ్ పార్టీ ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 12వ తేదీన ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమాన్ని మండలం నుండి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రాజ్యాంగ ప్రేమికులు, యువకులు, విద్యావంతులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ ఇన్చార్జ్ వినోద్ మహారాజ్ పిలుపునిచ్చారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని ప్రతి పౌరునికి అందజేయాలనే ఉద్దేశంతో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రెండుసార్లు జిల్లా కలెక్టర్లకు, తాసిల్దార్లకు వినతి పత్రం అందజేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని అందుకు నిరసనగా హైదరాబాద్ లో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ మండల నాయకులు రాజ్ మహారాజ్, ప్రసాద్, వెంకటేష్, సంజీవ, జగన్, సాయి, సురేష్, లక్ష్మణ్, భిక్షం, రామలింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నందికొండ మున్సిపల్ కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవాన్ని కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ అనూష శరత్‌రెడ్డి, కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2018 నుండి నందికొండ మున్సిపాలిటీ జరిగిన అభివృద్ధి పనులు , సంక్షేమ పథకాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ వాహనాలతో కౌన్సిలర్లు , మున్సిపల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ కర్ణ అనుష రెడ్డి, వైస్ చైర్మన్ బిన్నీ , కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ , రమేష్ జీ , బి.ఆర్.యస్.నాయకులు శరత్ రెడ్డి , మోహన్ నాయక్ , ఆదాసు విక్రమ్ , వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : అందరికి అధికార యంత్రాంగాన్ని అందుబాటులో ఉంచడమే సుపరిపాలన లక్ష్యం అని ఎంఎల్ఏ నోముల భగత్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవాన్ని మంలకేంద్రంలోని రైతు వేదిక లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో, ఎమ్మార్వో పాండు నాయక్, ఏవో జానకి రాములు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, మహిళ అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ, సర్పంచ్లు దేవుడు నాయక్, హనుము, రవి, పురుషోత్తం, బిచ్చునాయక్, పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ ఏఈఓ లు, మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ , జటావత్ చందర్, మండల యూత్ అధ్యక్షులు జటావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిట్యాలలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలకి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు సినీనటి కవిత, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, బిజెపి నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు, చిట్యాల మండల అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నకిరేకల్ రూరల్ మున్సిపాలిటీ అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, పల్సా శ్రీను గౌడ్, నార్కట్పల్లి మండల అధ్యక్షులు కొరివి శంకర్, కేతపల్లి మండల అధ్యక్షులు రాచకొండ గోపి, ,తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

నవతెలంగాణ-మర్రిగూడ

పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రంగారెడ్డి హెచ్చరించారు.శనివారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మర్రిగూడ చౌరస్తాలో శ్రామిక వికాస్ కేంద్రం కొల్లాపూర్, చైల్డ్ రైట్స్ అండ్ యు బెంగళూరు క్రై వారి సహకారంతో కళాజాత బృంద ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని పనిలో పెట్టుకున్నట్టు తెలిస్తే తమకు సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో గ్రామస్తులంతా పాల్గొని ఏ ఒక్కరు బాల కార్మికులుగా మిగలకుండా బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండేటట్టు చూడాలని కోరారు. బాలల హక్కుల ప్రజా ధ్వని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచుకట్ల సుభాష్ మాట్లాడుతూ.అన్ని గ్రామాలలో కళాకారుల బృందం ద్వారా ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే1098,100 నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుమూర్తి, గురుపాటి పరమేష్, గడ్డం పరమేష్, గడ్డం రాంబాబు, గడ్డం మల్లేష్, భీమనపల్లి లింగయ్య, ఇబ్రహీం, బట్టు వెంకన్న, రాజు నాయక్, భీమనపల్లి రాములు, పందుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన సుందరయ్య నగర్ నివాసి మీసాల ఊశయ్య కొన్ని రోజుల క్రితం మేస్త్రి పని చేస్తుండగా ఇంటి పైనుంచి కిందపడి మరణించారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు కోనేటి ఎల్లయ్య వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల యూత్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీకాంత్, గండమల్ల శంకర్ ,హనుమంతు కృష్ణ, చింతపల్లి బిక్షం ,సాయిరాం ,మేడి నరసింహ, సైదులు, రాజేష్, చంటి పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చండూర్



మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని మునుగుడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం గట్టుప్పల్ మండలంలోని తెరట్పల్లి నుండి నామపురం వరకు 48 లక్షలతో రోడ్డు పునరుద్ధరణ పనులకు, ఖమ్మగూడం నుండి షేరిగూడం వరకు 68 లక్షలతో రోడ్డు పునరుద్ధరణ పనులకు, కొండాపురం నుండి కొంపల్లి వరకు 1కోటి 68 లక్షలతో రోడ్డు పునరుద్ధరణ పనులకు, షేరిగూడం నుండి మద్దివారిగూడం మధ్యలో 34 లక్షలతో కల్వెర్ట్ పనులకు శంకుస్థాపన చేశారు. గట్టుప్పల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సుపరిపాలన దినోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్, జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, సర్పంచులు కుమార్ ఈడం రోజ, వీరమల్ల శ్రీశైలం, ఎంపీడీవో యాకోబు నాయక్, ఎంపీటీసీ గొరిగి సత్తయ్య, వైస్ ఎంపీపీ మాధవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం నాగార్జునసాగర్‌లో జరిగింది. విజయపురి టౌన్ ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన సోల ఉదయ్(23) తండ్రి శ్రీను వృత్తి మెకానిక్ శుక్రవారం అర్ధరాత్రి ఫంక్షన్‌కు హాజరై మోటార్ సైకిల్‌పై హిల్ కాలనీ నుండి పైలాన్ కాలనీలోని తన నివాసానికి తిరిగి వస్తుండగా పైలాన్ కాలనీ స్మశాన వాటిక మూలమలుపు వద్దకు రాగానే ద్విచక్ర వాహనం అతివేగంతో అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న సిగ్నల్ బోర్డ్‌కు డీ కొట్టడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక కమలా నెహ్రూ దవాఖానకు తరలించారు. మృతుడి అన్న సూర్య ప్రకాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నందమూరి బాలకృష్ణ, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఎల్వీ. యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో నల్లగొండ పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఎల్వీ. యాదవ్ మాట్లాడుతూ సినిమా, రాజకీయ రంగాలలో తండ్రి నందమూరి తారక రామారావు లాగా ఎదిగి పేరుప్రాఖ్యతులు సంపాదించుకోవాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం గుండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఎల్. వి. యాదవ్ నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ మరింత అభివృద్ధి చెందాలని,రాజకీయ రంగంలో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల విజయ్ కుమార్, బొంత రమేష్, దాడి మధుసూదన్ రెడ్డి, గంగాధర్ స్వరాజ్, కంచనపల్లి క్రాంతికుమార్, కొండేటి దయాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జి ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలో లాడ్జి ఏర్పాటు చేయడం అభినందనీయమని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన విష్ణు కాంప్లెక్స్ షాపింగ్ మాల్‌లో ఏర్పాటు చేసిన స్వాగత్ రెసిడెన్సి లాడ్జిని వారు ప్రారంభించి మాట్లాడారు. దూర ప్రాంతాలకు వచ్చి పోయేటటువంటి ప్రయాణికులకు టూరిజం ప్రయాణికులకు లాడ్జి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అద్యక్షులు కేసానీ లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దసురు నాయక్, రాంబాబు నాయక్, కాంప్లెక్స్ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, పి .మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడలపై చిన్నచూపు తగదు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

తెలంగాణ ప్రభుత్వం గౌడులపై చిన్న చూపు చూస్తుందని గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చిత్తలూరి నారాయణగౌడ్ ఆరోపించారు.శనివారం మండలపరిధిలోని నెమ్మికల్‌లో నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.బీసీలకు ఇచ్చే లక్ష రూపాయలను గౌడలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీలలో అత్యధికంగా ఉన్న గౌడలకు రాజకీయ పదవులు ఇవ్వడంలో వివక్ష చూపిన ప్రభుత్వం బీసీ రుణాలివ్వడంలోనూ వివక్ష చూపుతోందనిన్నారు.గౌడలలో అనేకమంది పేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే బీసీ రుణాలు అందించే జాబితాలో గౌడలను చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి చెవుగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు బిక్కి బుచ్చయ్యగౌడ్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, దంతూరి కప్పల రామ్మూర్తిగౌడ్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు యావత్ భారత దేశానికే ఆదర్శమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పదవరోజు నిర్వహించిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల,పేద ప్రజల అభివృద్ధి కోసం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ ,నూతన పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, నూతన ప్రాజెక్టుల నిర్మాణం, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, నూతన జిల్లాలు, మండలాలు, తాండలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దసురు నాయక్, రాంబాబు నాయక్, ఆర్డీవో గోపి రామ్ నాయక్, ఎమ్మార్వో మందడి మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో బాలరాజురెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ మండలంలోని నూతనంగా ఏర్పడిన రాజపేట తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్కుబాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు భాస్కరరావు, మౌనిక, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన కాశీమల్ల దేవేందర్ శనివారం ఉదయం అకస్మాత్తుగా మృతి చెందారు. శనివారం విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సిలువేరు విష్ణు 5,000 రూపాయలు, పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు 10వేల రూపాయల ఆర్థిక సాయం మృతుని కుటుంబానికి అందజేసి దేవేందర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, హైమద్ భాష, బెల్లంకొండ నరసింహ, సత్తయ్య, జొర్రిగల శ్రీను, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మాడుగుల శిరీష, జాల గణేష్, బాస లక్ష్మణ్, మొగిలి కిషన్, రుద్రాక్ష రవి, తుప్పరి రఘు, తదితరులు, పాల్గొన్నారు.

ఐసీడీసీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఐసిడిసి అనుముల పెద్దవూర మండలం చలకుర్తి సెక్టార్ హిల్ కాలనీ-3 అంగన్ వాడి కేంద్రం నందు బడి బాట కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఐసిడిసి సిడిపిఓ గంధం పద్మావతి మాట్లాడుతూ...3, 4 సంవత్సరాల పిల్లలు ఆటపాటలతో అక్షరాలు నేర్చుకుంటూ వారిని శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌస్య, అంగన్వాడి టీచర్ ఏ ఉమాదేవి అంగన్వాడి ఆయా ఎస్.కె ఆశ మరియు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో నేడు తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీను,6వ వార్డ్ కౌన్సిలర్ శ్రీలత,7వ వార్డ్ కౌన్సిలర్ సరళ,12వ వార్డు కౌన్సిలర్ జ్యోతి,13వ వార్డు కౌన్సిలర్ సరిత,15వ వార్డు కౌన్సిలర్ ప్రియలత, కో ఆప్షన్‌సభ్యులు షకీల్,మండల నాయకులు నరోత్తంరెడ్డి, కుదురుపాక రాములు, లక్ష్మణ్, సందీప్‌నేత, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్‌జే, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.